మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



## రోడ్ల మరమ్మతు పనుల్లో

# చేతివాటం?

- మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అవినీతి మరకలు
- వినాయక చవితి ఉత్సవాలకు తాత్కాలిక మరమ్మత్తు పేరిట పనులు
- రూ.40లక్షలు పనులు చేసినట్లు బిల్లులు..
- తూతూమంత్రంగా పనులు..
- సగానికి పైగా నిధులు కాజేసేందుకు పన్నాగం
- ఆర్టిఐ ద్వారా సమాచారం కోరినా నిరాకరణ ?




మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

**మహబూబ్‌గర్, మార్చి 2,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఇష్టారీతిగా పనులు చేపట్టి బిల్లులు కాజేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలుస్తున్నది. వివరాల్లోకి వెళ్తే.. వినాయక చవితి పండుగ పేరుతో మున్సిపాలిటీ పరిధిలో తాత్కాలిక పనులు మొదలుపెట్టారు. అయితే ప్రధానంగా క్లాక్ టవర్ వద్ద మాత్రమే సీసీ రోడ్డు పనులు చేపట్టి మిగతా పనులు చేపట్టకుండా నిధులు కాజేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో అక్కడక్కడ డస్ట్ పోసి తూతూ మంత్రంగా పనులు చేపట్టారు. ఈ పనులకు ఇటీవలే మున్సిపల్ కౌన్సిల్ పూర్తి అవుతున్న సందర్భంగా రూ.40 లక్షల పనులకు పూర్తిచేసినట్లు తీర్మానం చేసినట్లు తెలిసింది. పనులు చేయకుండానే రూ. 40 లక్షల నిధులకు సంబంధించి ఎంబి రికార్డ్ చేయడానికి కాంట్రాక్టర్లు అధికారులు ఏకమై కార్యాచరణ రచించారు. మున్సిపాలిటీలో ఏదైనా పనులు నిర్వహించాలంటే ముందుగా మున్సిపల్ అడ్మిన్ సెక్షన్ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇంజనీర్లు మోకాపై వెళ్లి పరిశీలన చేసిన అనంతరం అంచనాలు వేస్తారు. తదనంతరం బడ్జెట్ తీర్మానాలు తీసుకొని, టెండర్ విధానాన్ని పూర్తి అయ్యి అగ్రిమెంట్లు కాంట్రాక్టర్ తీసుకొచ్చిన తర్వాత పనులు మొదలు పెట్టాల్సి ఉంటుంది, ఇంత ప్రాసెస్ అనంతరం పనులు పూర్తయ్యాక ఎంబీ ఆధారంగా బిల్లులు రూపొందించాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండానే అంతా ఇష్టారీతిగా పనులు కానిచ్చేస్తున్నారు. ఈ తతంగం అంతా తమకెందుకని మున్సిపాలిటీ నుండి లక్షల నిధులు బిల్లులు చేయడానికి మున్సిపల్ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై మున్సిపల్ ఇంజనీర్ బసవరాజును వివరణ కోరగా తాను సెలవుల్లో ఉన్నట్లు తెలిపారు. ఇన్చార్జ్ ఎంఈ సందీప్ వివరణ కోరగా..తాను విధుల్లో చేరాక ఎలాంటి బిల్లులు ఇవ్వలేదని, గతంలో పని చేసిన అధికారులు ఏం చేశారనే విషయం తనకు తెలియదన్నారు. విచారించి వాటికి సంబంధించిన బిల్లులు నిలిపివేసి పనులను పరిశీలిస్తామని, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై డీఈ నర్సింహులు మాట్లాడుతూ రూ.25లక్షల బిల్లులు ఎస్టిమేట్ వేసినట్లు తెలుసని, పనులు పూర్తి విషయమై తనకు వివరాలు తెలియదని ఉన్నతాధికారులను సంప్రదించాలని చెప్పారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో విధంగా సమాధానం చెప్పడం మరింత అనుమానాలకు తావిస్తుంది. ఇదిలా ఉండగా మున్సిపాలిటీలో గత కొంత కాలంగా జరిగిన పనులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పట్టణానికి చెందిన రాఘవేందర్‌రాజు ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా, ఆడిట్ జరుగుతుందని ఇప్పుడు సమాచారం ఇవ్వడానికి కుదరని చెప్పడం గమనార్హం. అయితే సమాచార హక్కు చట్టం ద్వారా ఏదైనా సమాచారం కోరితే నెలరోజుల వ్యవధిలో ఇవ్వాల్సి ఉంటుంది, కాని సమాచారం ఇవ్వకుండా కమిషనర్ దాటవేయడం కొసమెరుపు. ఏదీ ఏమైనా మున్సిపాలిటీపై ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు.

## హైకోర్టు న్యాయమూర్తిని స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**గద్వాల, మార్చి 2 ప్రభాతవార్త :** ఆదివారం గద్వాల కోర్టు నందు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నందికొండ నర్సింగ్ రావు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మర్యాద పూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కె.కుష, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టీ.లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్‌రావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ,జిల్లా న్యాయ మూర్తులు

## వనపర్తి నుంచే

# నేర్చుకున్నా..

- శక్తియుక్తి ఈ ప్రాంతం ఇచ్చిందే..
- నా రాజకీయాల్లో వనపర్తి పాత్ర ఉన్నది
- మిత్రుడే సీఎం రావడంతో దోస్తుల ఖుషీ
- వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి, రేవంతన్న భరోసా ప్రారంభం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు దామోదర రాజనర్సింహా, సీతక్క, జూపల్లి, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- రూ.550కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త:** వనపర్తి పర్యటన ఒక రాజకీయంగానో, అభివృద్ధి కార్యక్రమాల పర్యటనో కాదని, ఇక్కడ తాను చదువుతోపాటు సర్వస్వం నేర్చుకున్నానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తిలో తాను చదువుకున్న రోజులను మర్చిపోలేనని తాను చదివిన వనపర్తి పాఠశాల, కళాశాల పూర్వ మిత్రులను కలుసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ఈరోజు తాను రాజకీయాలలో రాణించడానికి వనపర్తికి ఒక ప్రత్యేకమైన పాత్ర ఉందని అన్నారు. ఆనాడు చదువుకోవడానికి ఇక్కడికి వచ్చినప్పుడు ఒక పాఠశాల విద్యార్థిగా కళాశాల విద్యార్థిగా ఈ ప్రాంతంలో చదువుకున్న వారితో, రాజకీయాలు చేసిన వారితో అత్యంత సన్నిహితంగా మెలిగి ఈ ప్రాంత ప్రజలతో ఎంతో బంధం ఏర్పడినదని ఆయన వివరించారు. ఎవరితో ఉన్న తన అనుబంధం తాను ఎంత ఎత్తుకు ఎదిగిన మరువలేనని గుర్తు చేశారు. ఈ వనపర్తి శాసనసభ నియోజకవర్గాన్ని, పట్టణాన్ని అభివృద్ధి వైపు నడిపించి వనపర్తి ఆత్మగౌరవాన్ని నిలబెడతానని అన్నారు. వనపర్తి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుకున్నటువంటి వ్యక్తి ఈ తెలంగాణకే వన్నె తెచ్చిండు, అనే పేరును తీసుకొస్తానని అన్నారు. గతంలో ఈ ప్రాంత శాసనసభ్యులు జయరాములు యాదవ్, డాక్టర్ బాలకృష్ణయ, జి చిన్నారెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి వీరు దాదాపుగా నాలుగు దశాబ్దాలు సిద్ధాంతపరమైన, అభివృద్ధి పరంగా పోటాపోటీ రాజకీయాలు చేశారు కానీ ఏనాడు కూడా రాజకీయ కక్షలు, కుతంత్రాలు, పైసల ప్రభావం లేవని ఆయన గుర్తు చేశారు, కానీ ఐదు సంవత్సరాల క్రితం ఈ నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ఎన్నికైన వ్యక్తి వనపర్తి రాజకీయాలను కలుషితం చేసి, అవినీతి మయం చేసి వనపర్తి అంటే కుళ్ళు కుతంత్రాలకు ఒక వేదిక అనేలా చేసాడని అసహనం వ్యక్తం చేశారు. ఆనాటి రాజా రామేశ్వరరావు, జైపాల్ రెడ్డి, మల్లికార్జున్, జితేందర్ రెడ్డి ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులుగా పాలమూరు జిల్లాకు మంచి పేరు తెచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాటి పార్లమెంటు సభ్యులురాజా రామేశ్వరరావు మొదటి ప్రధాని అయిన పండిత్ జవహర్‌లాల్ నెహ్రూని వనపర్తి రప్పించి ఆయనకున్న కోటను పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించిన జూరాల ప్రాజెక్టు, భీమ, నెట్టంపాడు,కోయల్ సాగర్ లాంటి ప్రాజెక్టులు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిర్మించబడ్డాయని అన్నారు. వీటన్నిటిని చూసి నేర్చుకున్న రాజకీయ చైతన్యం ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి నాయేలా చేసిందన్నారు.



బహిరంగ సభకు హాజరైన మహిళలు

## గత ప్రభుత్వంలో

# నిర్లక్ష్యం



సహాయక బృందాలతో కలిసి టన్నెల్‌లోకి వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- కరెంట్ బకాయిలు చెల్లించక పనులు నిలిపివేత
- ఆపరేషన్ మరో రెండు, మూడు రోజులు పట్టే అవకాశం
- ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ఆదుకుంటాం
- అవసరమైతే రోబోలను ఉపయోగించాలి
- టన్నెల్ ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- టన్నెల్‌లోకి స్వయంగా వెళ్లి సహాయక చర్యలు పరిశీలించిన తీసిన సీఎం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించిందని, టన్నెల్ పనులు చేసే సంస్థకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాగర్‌కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్‌ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనను సీఎం సందర్శించారు. డిప్యూటీ సీఎం బట్టి మంత్రులతో కలిసి టన్నెల్ లోపలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ బకాయిలు చెల్లించలేదని విద్యుత్ నిలిపివేశారని,విద్యుత్ లేకపోవడంతో టన్నెల్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రతీష్టాత్మక ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టిందని, సంస్థకు బిల్లులు చెల్లించి, సాంకేతిక నిపుణులతో చర్చించి సమస్యలు పరిష్కరించామన్నారు. మిషనరీకి సంబంధించి స్పేర్ పార్ట్స్ అమెరికా నుంచి తెప్పించామని, పనులను వేగంగా పూర్తి చేసి, నల్లగొండ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని మేం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగిందని పేర్కొన్నారు. ఇది అనుకొని ప్రమాదమని, ఇలాంటి విపత్తులు జరిగినపుడు రాజకీయాలకు అతీతంగా ఏకమై సమస్యను పరిష్కరించుకోవాలని, ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా.. బాధిత కుటుంబాలపై సానుభూతి చూపించి వారిని ఆదుకోవాలి సూచించారు. ఆర్మీ, టన్నెల్ ఎక్స్పర్ట్స్ తో సహా 11 డిపార్ట్ మెంట్స్ సహాయక చర్యల్లో పనిచేస్తున్నాయన్నారు.టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో ఇప్పటికీ ఒక అంచనాకు రాలేదన్నారు. ఈ సమస్య ఒక కొలిక్కి రావడానికి మరో రెండు, మూడు రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారని,కన్వేయర్ బెల్ట్ పాడవడంతో లోపల మట్టిని బయటకు తరలించడం ఇబ్బందిగా మారిందన్నారు. రేపటిలోగా కన్వేయర్ బెల్ట్‌ను రిపేర్ చేస్తే మట్టిని బయటకు తరలించడం సులువు అవుతుందన్నారు. ప్రమాదం జరిగిన రోజు నుంచి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష చేశామని ఇది ఒక విపత్తు.. మనందరం ఏకతాటిపై నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. గతంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్‌లో పవర్ జనరేషన్ లో -మిగతా4లో..

## ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా

# సంపత్ కుమార్‌కు దక్కనుందా..?

- కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు ఏకగ్రీవం కానున్నాయి
- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు అగ్రనేతల వద్ద మంచి గుర్తింపు
- సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణుల ఒత్తిడి



**ఇటిక్యాల,మార్చి2 ప్రభాతవార్త :** నిఖార్సయిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త నుండి ఏఐసీసీ కార్యదర్శి వరకు ఎదిగిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలకోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించనుందా అన్నది మాదిగ సామాజిక వర్గంలో చర్చనీయాంశముగా మారింది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ మాదిగ సామాజిక వర్గంలో తనకంటూ ప్రత్యేకత నిలుపుకొని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో కూడా అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడంలో కూడా ఆయనకు ప్రత్యేకత ఉండింది. అంతేకాక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే,కేసి వేణుగోపాల్, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కూడా ఏఐసిసి కార్యదర్శిగా పనిచేస్తున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు మంచి గుర్తింపు ఉంది. ఈనెల మార్చి చివరినాటికి ఎమ్మెల్యేల కోట కింద 5 ఎమ్మెల్సీ స్థానాల పదవులు పూర్తికానుండగా 5 స్థానాలకు ఎమ్మెల్యేల కోటా కింద ఎమ్మెల్సీలను ఎన్నుకునేందుకు ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించేందుకుగాను ఈనెల 3వ తేదీ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసి 20వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతుంది. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేల కోటాలో 4ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నిక కానుండగా ఇందులో మాదిగ సామాజిక వర్గంలో రాష్ట్రంలో తనకంటూ పార్టీ పరంగా వ్యక్తిగతంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పార్టీ నాయకులు శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ ఇస్తే గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా మాదిగ సామాజిక వర్గంతో పాటు ఇటు జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్, గద్వాల 2 నియోజకవర్గలలో 2028లో జరిగే సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని ఖచ్చితంగా ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులు బలంగా కోరుకుంటున్నారు. అయితే రాష్ట్రంలో 2023 నవంబర్ నెలలో జరిగిన సాధారణ ఎన్నికలు జరగగా కాంగ్రెస్ పార్టీ 64 సీట్లు సాధించి అధికారం చేపట్టగా కానీ జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల అల్లంపూర్ నియోజకవర్గలలో మాత్రం బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలోనే సంపత్ కుమార్ కు ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తూ జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేందుకు అవకాశాలు ఉంటాయని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

## పాముకాటుతో

# రైతు మృతి

- ఊర్కొండ మండలం జకినాలపల్లిలో ఘటన
- కుటుంబ పెద్ద కోల్పోవడంతో మిన్నంటిన రోదనలు

3



మూసాపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ క్షితిజ

## వసతులు పరిశీలించి..

# విద్యార్థులలో ముచ్చటించి..

మూసాపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ

3

## నోబుల్ స్కూల్ క్యాంపాస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల, మార్చి 2 ప్రభాతవార్త :** గద్వాల మండలం పరిధిలోని సంగాల గ్రామంలో నూతన నోబుల్ స్కూల్ సిబిఎస్సి క్యాంపస్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజర య్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి స్కూల్ ప్రారంభించారు. శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అనంత స్కూల్ లో తరగతి గదులను పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే కి స్కూల్ ప్రిన్సిపాల్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , నాయకులు రఘువర్ధన్ రెడ్డి ,చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం మేధావుల సమావేశం


మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రభాకర్

**మహబూబ్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే ఎమ్మెల్సీ ఐదు స్థానాల్లో బీసీల స్థానం ఎంతో చెప్పాలని సమావేశం లో నిలదీశారు. ఈ సందర్భంగా బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో జనగణన ఒక్క ఎత్తు ఇప్పుడు జనగణన జరిగిన లెక్క ఒక ఎత్తు కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల వాళ్లు బీసీలకు ఏ విధమైన సీట్లను కేటాయిస్తారో లెక్క చెప్పాలని అదేవిధంగా ఇప్పటి వరకు శాసనమండలి అడుగుపెట్టని ఎన్నో కులాలు ఉన్నాయని వాళ్లను కూడా దృష్టిలో పెట్టుకొని సీట్లను కేటాయించాలని అన్నారు. అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ల స్థానాల్లో కూడా బీసీల శాతాన్ని బట్టి మాకు రావలసిన అన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని మాకు రాజకీయంలో ఆర్థికంగా సామాజికంగా ఇప్పటి నుంచే అన్ని రంగాల్లో బీసీల పాత్ర ఉండాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం సభ్యులు బాలరాజు, రాములుయాదవ్, యాదగిరి, నాగేష్, వీరేష్, రాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యువకులు.!

**బిజినపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** గుడ్ల నర్వ గ్రామానికి చెందిన యువకులు గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామ శివారులో కొందరు యువకులు గంజాయి సేవిస్తున్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులకు సంబంధించి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. గతంలో గ్రామానికి చెందిన ఇద్దరు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ సంఘటన మరువక ముందే గ్రామంలో గంజాయి కలకలం గ్రామస్తులను మరింత ఆందోళనకు గురిచేసింది. యువత గంజాయి సేవిస్తూ మత్తుకు చిత్తవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ సూచించారు. మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులకు సమాచారం అందించి అరికట్టాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన దార భాస్కర్


సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**నవాబుపేట, మార్చి2 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి పోమల గ్రామానికి చెందిన దారా భాస్కర్ టీపిసిసి కోఆర్డినేటర్ పుష్పగుచ్చముతో స్వాగతం పలికారు. అదే విధంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి ఆధ్వర్యంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నిరుద్యోగుల కోసం పెద్ద ఎత్తున జాబ్ మేళ నిర్వహించి అనేక మల్టి నేషనల్ కంపెనీల ద్వారా అనేక మందికి ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త ఏ. మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి10 క్రికెట్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం పొందిన మోడల్ స్కూల్ పెబ్బేర్ జట్టు


గెలుపొందిన టీంకు షీల్డ్ నగదు అందజేస్తున్న ఈసీఐఎల్ బృందం

**పెబ్బేరు, మార్చి 2 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో మోడల్ స్కూల్ విద్యార్థులు మూడు రోజుల పాటు మేడ్చల్ జిల్లా ఇ.సి.ఐ.ఎల్ లో జరిగినటువంటి టి 10 అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ కామారెడ్డి పై మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు 10 ఓవర్లలో 108 రన్స్ చేయగా రెండవ ఇన్నింగ్స్ లో కామారెడ్డి 50 రన్స్ కి అల్ అవుట్ కావడం వల్ల 58 పరుగుల తేడాతో వనపర్తి జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిడి శ్రీధర్ , కోశాధికారి సందీప్ చేతులమీదుగా ట్రోఫీ నగదు బహుమతి 30000 రూపాయలు అందుకోవడం జరిగింది. మోడల్ స్కూల్ ఫిజికల్ డెరెక్టర్ కమలాకర్, కోచ్ లు మనోహర్ ,శంకర్ క్రికెట్ జట్టులోని విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విజయవంతంగా ఉచిత భోజనం కార్యక్రమం



ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట, మార్చి 22 ప్రభాతవార్త :** నవాబుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న జెకె ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా కొనసాగించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ఫతేపూర్ మైసమ్మ దగ్గర కోతులకు పండ్లు కూరగాయలు ఆహారముగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో జెకె డైరెక్టర్ నవాబుపేట మండల వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి నవాబుపేట డెవలప్మెంట్ చైర్మన్ పుట్టి ఆంజనేయులు వైస్ చైర్మన్ టంకర నిరంజన్ డైరెక్టర్ పుట్టి మహేష్ కుమార్, పుట్టి రాఘవేందర్, నాగలింగం, రఘు, నరేష్ కుమార్, కమ్మరి శ్రీకాంత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

**అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు ..**

## అంబేద్కర్ నీకు వందనం పాట ఆవిష్కరణ


బోలా భాస్కర్ కుటుంబాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

**బిజినేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** డా. బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని ,అందరివాడని రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అని బహుజన రాష్ట్ర నాయకులు మంగి విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తితో బోల భాస్కర్ రచించిన పాటను ఆదివారం మంగనూరులో ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అంటరాని తనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దురహంకారంపై గొంతెత్తిన స్వరం, భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ అన్నారు. సమాజంలో వర్ణ, వర్గభేదాలు ఉండొద్దని రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా రూపొందించిన వ్యక్తిగా కొనియాడారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ సమాజంలో ఎలా నడుచుకోవాలో, రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడు అన్నారు. అంబేద్కర్ భారతీయ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం జీవితాంతం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ నీకు వందనం గీతాన్ని రాసిన బోలా భాస్కర్‌ను అభినందించి అతని కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోలా కృష్ణయ్య ,మాజీ ఎంపిటిసి వేముల తిరుపతయ్య, గూట విజయ్, ఎల్.వెంకట్, గూట వెంకటయ్య , జహంగీర్, గడ్డపార శివ, బొక్క చంద్రశేఖర్, లిక్కి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాస దీక్ష సహెరి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే


రంజాన్ సహెరిలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, మార్చి 2 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని బురద పేట మజీద్ నందు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు మొట్టమొదటి ఉపవాస దీక్ష సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహెరి ,భోజనం కార్యక్రమంను ప్రారంభించారు. ముస్లిం సోదరులకు భోజనమును వడ్డించారు. ఎమ్మెల్యే కి మైనార్టీ సోదరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ రంజాన్ మాసం ఉపవాస దీక్ష ప్రారంభం శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు తీవ్రమైన ఎండలో ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6.40 గంటల వరకు సుమారు 14 గంటల పాటు ఎంతో కఠినంగా ఉపవాస దీక్షలను చేసి ఆ అల్లాను ప్రార్థించడం జరుగుతుందన్నారు. ఇంత వేసవి కాలంలో కూడా ఈ పవిత్ర మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు, సాధారణ జీవన సాధనకు, జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు, వ్యక్తిగత క్రమశిక్షణ పెంపొందించేందుకు సహాయపడతాయని అన్నారు. నెల రోజుల పాటు కొనసాగే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షను నిర్వహిస్తూ అల్లా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాని ప్రార్థించారు. రంజాన్ మాసంలో అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు షుకుర్, సీసాల షాషా, రిజ్వాన్, సుదర్శన్, రెహమాన్, ఫయాజ్, మొయినుద్దీన్, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు



మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు

**గద్వాల, మార్చి2 ప్రభాతవార్త:** ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీస్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వజయంతి ఉత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మాజీస్పీకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ శ్రీపాదరావు జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో అర్ ఎస్సైలు చంద్రకాంత్, బాలచందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ శ్రీపాదరావు జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అర్ ఎస్సైలు చంద్రకాంత్, బాలచందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాల్గవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్

**మక్తల్ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు మూడు లక్షలకు పైగా వివిధ రంగాల్లో పనిచేస్తు న్న హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై గ్రైనేట్ మార్బుల్ ప్రభుత్వ ప్రైవేటు గోదాముల్లో మార్కెట్ రైల్వే ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలీ జట్టుమూట పేరుతో వీరిని పిలుస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించడం లేదు ఇది పాలకుల నిర్లక్ష్యం అని అర్థం అవుతుంది. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మికుల వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయి. పని భద్రత హక్కులు కల్పించడం అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారుల దృష్టికి తెచ్చిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు.

## మహిళ హత్యకేసులో నిందుతుడి అరెస్ట్


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రామకృష్ణ

**భూత్పూర్, మార్చి2 ప్రభాతవార్త :** బండరాళ్ళతో మోది ఓ మహిళను గతనెల 25న తెల్లవారుజామున బండరాళ్ళతో అతి దారుణంగా కొట్టి చంపిన నిందితుడిని క్లూస్ టీమ్ ఆధారంగా చేస్ చేసి పట్టుకున్నట్లు భూత్పూర్ పోలీస్ సర్కిల్ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశ పెట్టి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ తాగుడుకు బానిసైన కొత్తమొల్గరకు చెందిన గద్దం రాజు(29) మేస్త్రి పనిచేస్తూ ఒంటరి జీవితాన్ని గడిపేవాడు. భూత్పూర్ మునిరంగస్వామి జాతరలో గతనెల 19నతేరు రోజున కొతమొల్గరకు చెందిన అనే గాల్ల రంగమ్మ (50)ను పరిచయం చేసుకుని ఆమెతో అక్రమ సంబంధం ఏర్పర్చుకుని వీరిద్దరూ జాతరలో విచ్చలవిడిగా తిరిగారు. సదరు నిందితుడు గద్దం రాజు రంగమ్మను మచ్చిక చేసుకుని శారీరకంగా రెండు సార్లు అనుభవించాడు. అతను ఓ సెల్‌ఫోన్ కూడా రంగమ్మకు ఇచ్చాడు. గత నెల 24నజాతరలో గుడివెనకాల రాత్రంతా గడిపారు. 25న తెల్లవా రుజామున రాజు తన సెల్‌ఫోన్ ఇవ్వమని కోరగా రంగమ్మ నిరాకరించి రాజును డబ్బులు డిమాండ్ చేసింది. తాగిన మైకంలో ఊగిపోయిన రాజు కోపంతో పక్కనే ఉన్న బండరాళ్లతో తలపై, కణతపై బలంగా మోదడంతో రంగమ్మ తీవ్రరక్తగాయాలతో కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతుండగా ఆలయ పూజారి శ్రీనివాసులు తమకు సమాచారం అందించగా తాము వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యంలోనే చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. హత్యకు పాల్పడిన రాజును శనివారం అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు. మీడియా సమావేశంలో ఎస్.హెచ్ఓ. చంద్రశేఖర్, ఇతర పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## రహదారులపై మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**



షిటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేష్

**ఇటిక్యాల, మార్చి 2 ప్రభాతవార్త :** జాతీయ రహదారి వెంట అలాగే పట్టణాలకు రహదారులపై ద్విచక్ర వాహనాలలో కార్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే గ్రామాలలో దొంగతనాలు జరగకుండా గ్రామాల ప్రజలందరూ భాగస్వా ముల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రశాంతంగా ఉండాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఇటుకల ఎస్సై వెంకటేష్ గ్రామాల ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీస్ షిటీం ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రామాలలో ప్రజలకు శాంతి భద్రతలపై అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలాగే రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత నియమాలు పాటించి హెల్మెట్‌లు ధరించాలని ప్రజలకు వివరిస్తున్నారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడితే రీడింగ్ ప్రకారం రూ. 3 వేల జరిమానా అలాగే 3 రోజులు జైలు శిక్ష ఇంకా పలు రకాల కేసులు ఉంటాయని వాహనదారులకు ఎస్సై వెంకటేష్ వివరిస్తూ వస్తున్నారు. అదేవిధంగా దినదినం అభివృద్ధి చెందుతున్న ఎర్రవల్లి చౌరస్తాలో ఇళ్లకు పెద్ద పెద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసుకున్నా కానీ తమకు చెందిన వాహనాలు కాంపౌండ్ లోపల భద్రపరచుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని యజమానులు చేస్తున్న నిర్లక్ష్యం వల్ల వాహనాలు దొంగతనాలకు గురవుతున్నాయని అలాగే యువత రోడ్ల వెంట మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల జాతీయ రహదారులపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అలా కాకుండా మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని ఆ దిశగా యువత ఆలోచించాలని అదేవిధంగా మహిళలు బస్సులు ఎక్కే చోట ఆకతాయిలు మహిళలను వేధించడం చోటు చేసుకుంటున్నాయని అందుకు మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి షిటీం. పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదేవిధంగా గ్రామాలలో ప్రజలందరూ అన్నదమ్ముల్లా ఉంటూ గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించుకోవాలని ఎస్సై వెంకటేష్ మండల ప్రజలను కోరారు.

## మందుల ధరల తగ్గించాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి**

**మెడికల్ రిప్రెసెంటేటివ్స్ జిల్లా బాడీ సమావేశం**


మాట్లాడుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్, మార్చి2 ప్రభాతవార్త:** కేంద్ర బిజెపి ప్రభుత్వం మందుల ధరలను విపరీతంగా పెంచి కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి అన్నారు. సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయం లో ఆదివారం కామ్రేడ్ మల్లికార్జున అధ్యక్షతన మెడికల్ రిప్స్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై మాట్లా డుతూ సామాన్య ప్రజలు వాడే మందుల ధరలు అందుబాటులో లేకుండా కార్పొరేట్ ఫార్మా కంపెనీలకు దేశ సంపదను మొత్తం కట్టబెట్టి, శ్రమజీవులకు వచ్చే రోగాలు వారి నుండి కాపాడే మందుల ధరలను 100 పెంచే రకంగా కంపెనీలకు అనుమతించడం మోడీ వ్యవ హారశైలితో ప్రజల బాధలు, రోగాల బారిన పడిన ప్రజలు మందులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మందులు ధరలు తగ్గించాలని ,కేంద్ర బడ్జెటును సవరించాలని, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని వారికి పిలుపుని చ్చారు. మెడికల్ రీప్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శోభన్ మాట్లాడుతూ మెడికల్ రిప్పుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తూనే ప్రజల హక్కుల కోసం ఫార్మా మందుల ద్వారా తగ్గింపు కోసం తమ సంఘం పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో మందుల ధరలను నియంత్రించడం లేదని ,మందుల ధరలు పెంచడానికి కంపెనీలకు స్వేచ్ఛ నివ్వడం మోడీకి తగదని, మందులకు పేటెంట్లు ఇవ్వడం కూడా సరైనది కాదని ఆయన ధ్వజమెత్తారు. లేబర్ కోడ్లను ఉపసంహరించాలని మందుల ధరలను తగ్గించాలని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సేల్స్ యూనియన్ ఆధ్వర్యంలో బహుముఖ పోరాటాలు చేస్తామని తెలిపారు. ఇందులో భాను ,రాఘవేందర్, శ్రీకాంత్ ,అమరేందర్, నవీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు .

## రంజాన్ ఉపవాస దీక్షలు ఆరంభం

**మజీద్లలో ప్రత్యేక తరవి నమాజ్‌లతో దీక్షలు ఆరంభించిన ముస్లింలు**


జామ మజీద్లో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

**భూత్పూర్, మార్చి 2 ప్రభాతవార్త :** శనివారం నెలవంక దర్శనమివ్వడంతో భూత్పూర్ ముస్లింలు మజీద్ లలో తరవి నమాజులు చేసి ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు ఆరంభించారు. భూత్పూర్ పట్టణంలోని జామ మస్జీద్, మదీనా మస్జీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి నెలరోజుల రంజాన్ ఉపవాస దీక్షలు ఆరంభించినట్లు ఉమ్మడి మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహ్మద్ సాధిక్ తెలిపారు. శనివారం రాత్రి నిర్వహించిన తరవి ప్రత్యేక నమాజ్లో ముస్లిం పెద్దలు మొహ్మద్ జహంగీర్, మొహ్మద్ ఖదీర్, మొహ్మద్ హాజి పాల్గొన్నట్లు సాధిక్ తెలిపారు.

## మాజీ ఉప ముఖ్యమంత్రిని కలిసిన సాదిక్


మహిమూద్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీ నాయకుడు

**భూత్పూర్, మార్చి 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి మహిమూద్ అలీని అయన జన్మదినాన్ని పురస్కరించు కుని బిఆర్ఎస్ మైనారిటీ నాయకుడు మొహ్మద్ సాదిక్ ఆదివారం స్వయంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థికి కలెక్టర్‌చే బహుమతి ప్రధానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

**మద్దూర్, మార్చి2 ప్రభాతవార్త:** మద్దూర్ పట్టణ కేంద్రానికి చెందిన గీతాంజలి హైస్కూల్ విద్యార్థులకు ఆదివారం రోజు పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ వారు ముగ్గురు విద్యార్థులకు జిల్లా స్థాయిలో ర్యాంకులు రావడం వలన నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా నారాయణపేట స్కిల్ సెంటర్లో మద్దూర్ గీతాంజలి స్కూల్‌కు చెందిన పదవ తరగతి, వడ్ల వైష్ణవి, శ్రీకాంత్, అభినవ్ తేజ్ గౌడ్‌లకు అందజేశారు. గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శివాజీ**


విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ శివాజీ

**బిజినేపల్లి, మార్చి2 ప్రభాతవార్త:** రాబోయే ఎండాకాలంలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల విద్యుత్ శాఖ అధికారులకు టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శివాజీ సూచించారు. మమ్మాయిపల్లి విద్యుత్ విద్యుత్ సబ్స్టేషన్‌ను ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రస్తుతం మండలంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారుల పనితీరు బాగా లేకున్నా, విద్యుత్ సరఫరాలో లోవోల్టేజీ సమస్యలున్నా నేరుగా విద్యుతాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతులు సైతం ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కెపాసిటీ మించి విద్యుత్ వినియోగం చేయకుండా విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు . నాగర్ కర్నూల్ డీఈ శ్రీధర్, ఏఈ రాకేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ శ్రీకాంత్, లైన్మెన్ లక్ష్మణ్, ఆపరేటర్లు బీసం రాజు, జగన్, రైతులు కదిరె రాము తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా మహిళలు

**పానుగల్, మార్చి2 ప్రభాతవార్త:** ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుండి మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. అలాగే మండలంలోని ఆ గ్రామాల నుండి కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు జిల్లాకేంద్రానికి తరలి వెళ్లారు. మహిళాసంఘాల సభ్యులను తరలించడంలో అధికారులు సఫలీకృతులయ్యారు. సమావేశంలో మహిళా సంఘాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం పట్ల వారు వర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. బహిరంగసభకు తరలివెళ్లిన మహిళలకు ఎంపీడీఓ ఏపీఎం ఎంపీఓతో పాటు ఆయా గ్రామాల కార్యదర్శులు భోజన సదుపాయం తదితర వసతులు కల్పించారు.



## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

**గద్వాల, మార్చి 2 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఘనంగా అన్ని నివాళులు అర్పించారు. ఆదివారం ఐ.డి.ఓ.సి ఆవరణం లో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పుష్ప మాలలు అర్పించి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు అంకితమై, రాష్ట్ర శాసన వ్యవస్థలో తనదైన ముద్ర వేశారన్నారు. శాసనసభ స్పీకర్‌గా ప్రజాస్వామ్య నియమ నిబంధనలను కాపాడటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. శ్రీపాదరావు ఆశయాలను యువత అనుసరించి, సమాజ సేవలో అంకిత భావంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జితేందర్, బిసి సంక్షేమ అధికారి సరోజమ్మ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ

# స్పీకర్ పదవికే వన్నెతెచ్చిన వ్యక్తి..

### దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ మోహనరావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కీ. శే .స్వర్గీయ శ్రీపాదరావు జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్తానంలో మొదటిగా సర్పంచ్‌గా రెండుసార్లు ఎన్నికై తదుపరి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా పని చేశారని, శాసన సభ నడిపించిన తీరు ఆదర్శ ప్రాయం అన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రజా సేవ చేయడానికి ప్రతినిత్యం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్ పాల్గొన్నారు.




శ్రీపాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు



శ్రీపాద రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

**డిఐజి , ఎస్పీ కార్యాలయాల్లో..** దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా, జోన్7 జోగులాంబ డిఐజి ఎల్ఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు డిఐజి కార్యాలయంలో, అలాగే జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పోలీసు అధికారులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలను స్మరించుకున్నారు. ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను అధికారి గణం గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్య, ఆర్ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ (తోఫా)

### డీఎన్ఆర్‌కు ధన్యవాదాల మైనార్టీ సోదరులు

**ఊర్కొండ, మార్చి 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు ఆదివారం రంజాన్ (తోఫా) కానుకగా వాటర్ ఫిల్టర్‌ను మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలో ఉండి సాయంత్రం దీక్ష విరమణ (ఇఫ్తార్) సమయంలో మస్జీదులో చల్లటి నీరు తీసుకునేందుకు వాటర్ ఫిల్టర్‌ను అందజేయడం సంతోష కరమైన విషయమన్నారు. మస్జీద్‌కు వాటర్ ఫిల్టర్ బహుకరించినందుకు డీఎన్ఆర్‌కు ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, అరిఫ్, జబ్బార్, రఫీఖ్, ఫక్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, మాజీ వార్డు సభ్యులు రవి వాల్మీకి, నాయకులు దయాకర్, పోలె భాస్కర్, దారా రాజు, కంఠం రాములు, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని బహుకరించిన వాటర్ ఫిల్టర్

## కుట్టుమిషన్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

### -కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హాబీబ్ ఉర్ రహ్మాన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా ముస్లిం మైనారిటీల కోసం 800 కుట్టుమి షన్లను ఆదివారం వనపర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో మంజూరు చేయడం హర్షనీయమని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రె స్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.హ బీబ్ ఉర్ రహ్మాన్ అన్నారు. నియోజకవర్గా నికి 200 చొప్పున కుట్టుమిషన్లు నిరుపేద ముస్లిం మహిళలకు అందించడం జరుగు తుందన్నారు. కుట్టు మిషన్లు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు జూపల్లికృష్ణారావు, ఎమ్మె ల్సీ కుచుకుల్ల దామోదర్‌రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ల కూచకుల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలతోపాటు స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వా ల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమాలను ఏర్పా టు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని హాబీబ్ తెలిపారు.




కుట్టుమిషన్లు అందజేస్తున్న దృశ్యం

## గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

### అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



లింగాల ఎస్సీ కాలనీలో సి.సి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, స్థానిక నాయకులు

**లింగాల ,మార్చి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సి.సి రోడ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో రూ.173 కోట్ల నిధులతో బిటి రోడ్లు లేని గ్రామాలకు బిటి రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో 73 కోట్ల నిధులతో గ్రామాలు,తాండలలో సి.సి రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, పూజారి వెంకటయ్య, నాయకులు శంకర్ రాథోడ్, ఇందిరమ్మ, చెంచేటి శివ, ముక్తార్, జనార్ధన్, విజయలక్ష్మి, మల్లయ్య, రాజు నాయక్,రాజల్ , సుదర్శన్, బాలకృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ సదస్సును విజయవంతం చేద్దాం

### బీసీ జాక్ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్

**మహబూబ్‌నగర్ మార్చి2 ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బిసి రాజకీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతారని ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీ బిడ్డలు హాజరై విజయవంతం చేద్దామని అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ అయిన తర్వాత జరుగుతున్న తొలి రాజకీయ సమావేశం కాబట్టి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీ సమాజం కదిలి వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా నిలవాలని బీసీ జాక్ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని టీఎన్జీఎస్ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన వాటా కొరకు ఆత్మగౌరవ పోరాటానికి బీసీలందరు సిద్ధం కావాలని ఆయన పిలుపునిస్తూ తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో జరిగిన కులగణలలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపిస్తూ, తెలంగాణ వ్యాప్తంగా బీసీ భావజాల వ్యాప్తిని బలంగా తీసుకెళ్తున్న తీన్మార్ మల్లన్న ఎలాగైనా పార్టీ నుంచి బయటకు పంపాలని ఆలోచనలతో సస్పెన్షన్ వేటు వేయడం కాంగ్రెస్ పార్టీ తమకు తాము తీసుకున్న గోతిలో తానే పడిందన్నారు. బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 2028లో బీసీ ఎమ్మెల్యేలు అవుతారని, మన ఓటు మనకే వేసుకుందాం అనే నినాదంతో ముందుకెళ్లి బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకుందాం అన్నారు. తమ్మడ బోయిన అర్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ కు గురైన బీసీల గొంతుక తీన్మార్ మల్లన్న మనమందరం కాపాడుకోవాలని, సమగ్ర కుల గణనలో బీసీలకు జరిగిన తప్పిదాలను ఎత్తి చూపినందుకే కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిందని ఇకనుంచి పూర్తిగా బీసీల పక్షాన పోరాడేందుకు తీన్మార్ మల్లన్నకు అవకాశం దొరికిందన్నారు. ఎల్లబోయిన ఓదెలు యాదయ్య మాట్లాడుతూ మార్చి 9 న జరగబోవు సభను విజయవంతం చేయాలని పార్టీలకతీతంగా బీసీలందరూ చైతన్యంతో ముందుకు వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతు పలకలన్నారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్, తీన్మార్ మల్లన్న, టీం జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్, బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు మైత్రి యాదయ్య, వివిధ కుల సంఘ ప్రతినిధులు మెట్టుకాడి ప్రభాకర్, మహేందర్, శేఖర చారి,శివన్న, అశ్విని సత్యం, పాల్గొన్నారు.




జానయ్య యాదవ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

# ఉన్నత లక్ష్యంతో చదివి విద్యార్థులు దేశస్థాయిలో రాణించాలి

### రాఘవేంద్ర హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలో హాజరైన సినీ నటుడు బాలాదిత్య

**ఇటిక్యాల మార్చి 2, ప్రభాతవార్త :** ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని పెద్ద స్థాయిలో ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులు పాఠశాలకు పంపించి వారిని విద్య వైపు ఆకర్షితులు అయ్యేలా తల్లిదండ్రులు కూడా చొరవ చూపాలని సినీ నటుడు బాల ఆదిత్య విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం శాంతినగర్‌లోని రాఘవేంద్ర హై స్కూల్ వార్షికోత్సవ వేడుక కార్యక్రమం పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ వేడుక కార్యక్రమానికి సినీ నటుడు బాల ఆదిత్య. మండల విద్యాశాఖ అధికారి నర్సింహులు పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సినీ నటుడు బాల ఆదిత్య మాట్లాడుతూ తల్లిదండ్రుల సూచనలతోనే పాఠశాలల్లో విద్యార్థులు చదువుకొని మంచి విద్యార్థులుగా గుర్తింపు పొందుతారని అలాగే పిల్లల వ్యక్తిగత అభిరుచులు తల్లిదండ్రులు గౌరవించాలని అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలంటే అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ఉంటుందని రాఘవేంద్ర హై స్కూల్ వార్షికోత్సవ వేడుకకు నన్ను పిలవడం అదృష్టంగా భావిస్తున్నానని సినీ నటుడు బాల ఆదిత్య అన్నారు. అలాగే ఎంఈఓ నర్సింహులు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల పూర్తి బాధ్యత ఉపాధ్యాయులపై వేయకుండా తల్లిదండ్రులపై కూడా ఉంటుందని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. అలాగే పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులైన మీరు మీ పిల్లలకు చిన్నప్పుడే సెల్ ఫోన్లు అలవాటు చేయకూడదని పాఠశాలలకు వచ్చే సమయంలో సమయ పాలన పాటిస్తేనే నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ స్టార్ కిడ్ లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపికలు అందజేశారు. అలాగే సినీ నటుడు బాల ఆదిత్యను ముఖ్య అతిథులను కూడా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహులు, ఆత్మకూరు ఎం వి రామన్ స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ గౌడ్, పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ వంశినాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామ్మోహన్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, మద్రాస్ ఐఐటియన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




సినీ నటుడు బాలాదిత్యను సన్మానించిన పాఠశాల చైర్మన్, డైరెక్టర్



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులు

## క్వింటాల్ మిర్చికి రూ.25 వేలు చెల్లించాలి

### రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ సీపీఐ(ఎం)

**కల్వకుర్తి, మార్చి 02 ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చికి క్వింటాకు రూ.25 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ డి మాండ్ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ మాట్లాడుతూ.. జిల్లాలో వేల ఎకరాల్లో మిర్చి సాగవుతున్నదని తెలిపారు. గత రెండేండ్లుగా గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎకరాకు రూ.30వేల నుంచి రూ.50వేలకు కౌలుకు తీసుకొని దాదాపు రూ.2లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారని చెప్పారు. ఒక్కరిద్దరు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాళ్ల మిర్చి వస్తుందని, 15 క్వింటాళ్లకు దిగుబడి దాటే పరిస్థితి లేదన్నారు. దిగుబడి తగ్గిన మద్దతు ధర వస్తుందనుకొని మిర్చిని మార్కెట్కు తరలిస్తే మార్కెట్లో క్వింటాకు రూ.12వేల నుంచి రూ.13వేలకు మించి ధర పలకట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు అదనంగా మద్దతు ధర ఉండాలని పేర్కొన్నదని, మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు కో అమలు చేయట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటాల్ రూ.25వేలు ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు, ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, బాలస్వామి, ఏపీ.మల్లయ్య, బాల్‌రెడ్డి, రామయ్య, ఈశ్వర్ శివ వర్మ, దశరథం, కిషోర్, నాగరాజు, నిర్మల, అశోక్, తారా సింగ్, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎండి అబ్బాస్ సీపీఐ(ఎం)

## పాముకాటుతో రైతు మృతి

**ఊర్కొండ, మార్చి 02 ప్రభాతవార్త:** మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన తలసాని సాయిరెడ్డి అనే రైతు ఆదివారం పాముకాటుతో మృతి చెందారు. పొలం వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటేసింది. హుటాహుటిన కల్వకుర్తి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. తలసాని సాయి రెడ్డికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు చనిపోవడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగింది. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తలసాని సాయిరెడ్డి గతంలో ప్రాథమిక సహకార సంఘానికి అధ్యక్షుడుగా పనిచేశారు. గ్రామంలో నిర్వహించే స్టేజి నాటకాలలో తనదైన పాత్రను పోషించి జనాలను హాస్యాలతో కడుపుబ్బ నవ్వించేవారని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల పాము కాటుతో ముగ్గురై చనిపోవడంతో గ్రామ ప్రజలు, కళాకారులు కన్నీరు పర్వతమయ్యారు.

## అనారోగ్య బాధితురాలికి అర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి,మార్చి 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని కళ్యాణ్‌నగర్ కాలనీకి చెందిన మల్లేపల్లి మంజుల మహిళా చేతికి గాయం కారణంగా అర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మంజుల కుటుంబాన్ని పరామర్శించారు. బాధితురాలికి మిత్ర ఫౌండేషన్ సహకారంతో రూ.5వేలు ఆర్థిక సహాయం అందించినట్లు ఫౌండేషన్ మాజీ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు, అనారోగ్య బాధితులకు అండగా మిత్ర ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బాధితురాలి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహం సందర్శన



**మూసాపేట,మార్చి2 ప్రభాతవార్త:** మూసాపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహంను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ క్షితిజ ఆదివారం సందర్శించారు. వసతి గృహంలో వంట గది, డైనింగ్‌హాల్,వసతిగృహంలో గదులు,పరిసరాలు పరిశీలించారు. వసతి గృహంలోని విద్యార్థులతో ఆమె మాట్లాడారు. పదవ తరగతివిద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని,విద్యార్థులు తమ కెరీర్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. వసతి గృహానికి అవసరమైన రిపేర్‌లు, నూతన భవననిర్మాణంకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆమె వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి.సుదర్శన్ తదితరులు ఉన్నారు.




వసతిగృహాన్ని సందర్శించిన కమిషనర్



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి :ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేశానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గతంలో నిధులను మంజూరు చేశామని, రాబోయే రోజులలో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తుకారాం రెడ్డి, కారుకొండ మాజీ ఎంపిటిసి మిద్దె మల్లేష్, నాయకులు శ్రీనుతో పాటు ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

## పదేళ్లు పాలించి ప్రజా సమస్యలను పరిష్కరించని

# సన్యాసి కేసిఆర్

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్‌లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బిఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు.

### ప్రతి సెంటుకు సాగునీరు అందిస్తాం.. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఈ జిల్లా బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కృష్ణానది జలాలను ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ప్రతి సెంటు భూమికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి పాల మూరులో ఇప్పుడు ఉన్న ప్రతి ప్రాజెక్టు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మొదలుపెట్టినవే అని గుర్తు చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్ని వేల 8173 కోట్ల నిధులు ఖర్చు చేయగా గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఖర్చు చేసింది కేవలం 6137 కోట్లు మాత్రమేనని, పాలమూరు ప్రాజెక్టులు గత పది సంవత్సరాలలో నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగునీరుకు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎస్ఎల్‌బిసి కెనాల్‌లో 44 కిలోమీటర్లు సొరంగ మార్గం చేపట్టాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే 25 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన భాగం పూర్తి చేయకుండా గత ప్రభుత్వం పెండింగ్ ఉంచేసి నేడు ఎనిమిది మంది కార్మికుల చావులకు కారణమైందన్నారు. బీసీల కులగణనను చేసి బి.సిలకు 42 రిజర్వేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు.



### వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్‌లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు రూ. 6,000 కోట్ల కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలోగా రూ. 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు.

### కాంగ్రెస్‌తోనే మహిళా సంక్షేమం: మంత్రి సీతక్క

ఆడబిడ్డల ఆర్థిక స్థితిగతులను ఏ విధంగా మెరుగుపరచాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం మహిళల సాధికారిక పట్ల ఆలోచిస్తున్నారని మంత్రి సీతక్క తెలియజేశారు. అందుకే మహిళల స్వయం ఉపాధికి రూ. 21 వేల కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలుగా మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగింది అన్నారు. మహిళలు పెట్రోల్ పంపులు నడుపుకునేందుకు క్యాంటీన్లు నడుపుకునేందుకు సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము సహకారం చేస్తుందని తెలియజేశారు. ఆర్టీసీలో 1000 బస్సులు మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి నడిపించడం జరుగుతుందని తెలియజేశారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు ఎవరైనా చనిపోతే 10 లక్షల రూపాయలు బీమా ఇచ్చేందుకు ప్రభుత్వము భీమా ప్రవేశపెట్టిందన్నారు. దీనితోపాటు మహిళా సంఘాల ద్వారా చనిపోయిన మహిళ తీసుకున్న రుణాన్ని మాఫీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రణాళి కలు చేసిందన్నారు. మార్చి 8న హైదరాబాద్ లో మహిళా సంఘాలతో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఆదర్శ పాఠశాలలో మహిళల ద్వారానే పాఠశాలల మరమ్మతులు, ఇతర సదుపాయాల పనులు చేయించి వారికి ఉపాధి కల్పించామని, మహిళలకు ప్రభుత్వము కల్పిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

### పకడ్బందీగా కులగణన

**- పార్లమెంట్ సభ్యులు మల్లు రవి**

సామాజికంగా వెనుకబడిన కులాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగణనను చేపట్టి 50 రోజుల్లో పూర్తి చేసిందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఈ కులాలలో ఎంతమందికి ఉపాధి ఉంది వారి ఆర్థిక స్థోమత ఏంటిది అనేది సర్వే ద్వారా తెలుసుకోవడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 56 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు 200 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. వనపర్తి జిల్లా వాసి శ్రీనివాస్ శెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఉండటంతో ఆయన 6 కొత్త బ్రాంచ్లను నేడు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అచ్చంపేటలో గిరిజనులను అడాప్ట్ చేసుకొని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. తన కృషి వల్ల యూనియన్ బ్యాంక్ ద్వారా జిల్లాలో ఐదు కొత్త బ్రాంచ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటుంది అన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం కల్పించేందుకు యూనియన్ బ్యాంకు ముందుకు వచ్చిందన్నారు. డిజిటల్ లైబ్రరీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో వివిధ బ్యాంకుల ద్వారా రుణ మేళా ఏర్పాటు చేసి 1017 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా జాబ్ మేళా నిర్వహించి 295 మందికి ఆయా సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని వారికి నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.



### ఏడాదిలో రూ.375 కోట్లతో

## అభివృద్ధి పనులు

**శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

ప్రభుత్వం ఏర్పడ్డాక వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 375 కోట్ల అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి అన్నారు. ఆదివారం మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు. 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పెబ్బేర్‌లో 30 పడకల ప్రభుత్వాసుపత్రికి శంకుస్థాపనలు చేశామని, 100 గ్రామాలకు గ్రామీణ రోడ్లను మంజూరు చేసిన సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ కు మాజీ ఎమ్మెల్యే జయరాములు యాదవ్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. 500 పడకల హాస్పిటల్‌కు మాజీ ఎమ్మెల్యే డా. బాలకిష్టయ్య పేరు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. జిల్లాలో సంక్షేమ హాస్టల్ ప్రైవేట్ భవనాలు ఉన్నాయని వాటికి పక్క భవనాలు నిర్మించినందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలకు రేన్యువేశన్ చేసేందుకు నిధులు మంజూరు చేసి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి కోరారు. జేఎన్టీయూ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. జిల్లాలోని 133 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాలిటీలకు ఎస్.డి.ఎఫ్. కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి నిధులు మంజూరు చేయాలని కోరారు.



### అక్క ప్రేమ ఆప్యాయత చూపిన

## పార్వతమ్మ కుటుంబం

వనపర్తిలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివిన తనకు సొంత అక్కల ప్రేమ ఆప్యాయత చూపిన పార్వతమ్మ కుటుంబాన్ని ముఖ్యమంత్రి హోదాలో కలిసి పరామర్శించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణానికి పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి వచ్చిన తాను ముఖ్యమంత్రి హోదాలో తన అక్క అయిన పార్వతమ్మ ఇంటికి రావడం పట్ల పార్వతమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని ఆప్యాయంగా సాదరంగా ఆహ్వానించారు. గతంలో వనపర్తి పట్టణంలోని పార్వతమ్మ గృహంలో అద్దెకు ఉండి ఇంటర్ వరకు చదివిన పాత జ్ఞాపకాలను ముఖ్యమంత్రి గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పార్వతమ్మ కుటుంబ సభ్యులను ఆప్యాయతగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తన ఇంటికి తన తమ్ముడు రావడం పట్ల పార్వతమ్మ ఆనందభాష్పాలతో స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘా రెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### చిన్ననాటి స్నేహితుడు సీఎంగా ..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా వారి ఆత్మీయ మిత్రుల అపూర్వ కలయిక కార్యక్రమానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు . మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి లో 8వ క్లాసు నుంచి ఇంటర్ వరకు చదువుకున్న రేవంత్‌రెడ్డి ఆదివారం సీఎం హోదాలో వనపర్తి కి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి ఆనాటి చదువుకున్న స్నేహితులను కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు స్నేహితులతో కలిసి భోజనం చేయడం జరిగింది చిన్ననాటి స్నేహితుల తో కాసేపు సరదాగా గడిపారు స్నేహితులను కలవడం నాకు



ఎంతో సంతోషంగా ఉంది వనపర్తి పట్టణంలో నేను చదువుకొని ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా అయ్యాను నాకు ఎంతో సంతోషంగా ఉంది తనతో పాటు చదువుకున్న మిత్రులను కలిసి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు స్నేహానికి విలువ కట్టలేము అదే స్నేహమంటే

### ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,

# రేవంతన్న భరోసా ప్రారంభించిన సీఎం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త:** ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకాన్ని వనపర్తి జిల్లాలో ఆదివారం ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లను సందర్శించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేసారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకాలను వనపర్తి జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మొదటగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ. 36.64 కోట్ల నిధులతో 42,230 మంది మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు. మొదటి విడతగా 10,490 మంది మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయనున్నారు.

జాబ్ మేళా లో ఎంపికైన వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ

మార్చి 1 వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధి కల్పన శిక్షణా శాఖ ద్వారా నాగర్ కర్నూలు ఎం.పి మల్లు రవి, వనపర్తి ఎం.ఎల్. ఏ.తూ డి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో ఎంపికైన కొంతమంది యువతీ, యువకులకు లాంఛనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అందజేశారు. మార్చి ఒకటిన నిర్వహించిన జాబ్ మేళా లో 39 కంపెనీలు పాల్గొన గా 572 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 154 మందిని షార్ట్ లిస్ట్ చేయగా 95 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు. ఎస్.హెచ్.జి లకు బ్యాంక్ లింకేజి కింద 1001 కోట్ల





రూపాయల చెక్కు పంపిణీ

ఎస్.హెచ్.జి.బ్యాంక్ లింకేజీ కింద జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా నాగర్ కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కును అందించారు. ఎస్.సి., ఎస్టీ కార్పొరేషన్ , బి.సి.కార్పొరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటు కింద స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ తో చెక్కులు ఒక్కొక్క కార్పొరేషన్ ద్వారా 5 మందికి మొత్తం 15 మంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి చెక్కులు పంపిణీ చేశారు.

యూనియన్ బ్యాంక్ రెండు కొత్త బ్రాంచీలు ప్రారంభించిన సి.ఎం. ముఖ్యమంత్రి స్వగ్రామము అచ్చంపేట నియోజకవర్గంలోని కొండా రెడ్డి పల్లి, వనపర్తి జిల్లా కలెక్టరేట్(ఐదీవీది)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ద్వారా పిఎమ్ఈజీపి ముద్ర,సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు, ఎస్.హెచ్.జి.లకు 210 కోట్ల చెక్కు పంపిణీ చేశారు. ఎస్.బి. ఐ బ్యాంక్ ద్వారా వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గృహ నిర్మాణం వాహన, వ్యక్తిగత రుణ వితరణ రుణాలు వనపర్తి ,జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు డిసెంబర్ 1, 2024 నుండి ఫిబ్రవరి 22 వరకు రూ. 275 కోట్ల 52 లక్షల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. డి.సి.సి.బి ద్వారా వ్యవసాయ, గొర్రెలు, డైరీ యూనిట్‌లకు రూ. 202 కోట్ల చెక్కు, హెచ్‌డిఎఫ్‌సి ద్వారా రూ. 35 కోట్ల చెక్కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా హర్వెస్టర్ లు, రైస్ మిల్లు లు, బెకరీ, డైరీ యూనిట్‌ల లబ్దిదారులకు రూ.150 కోట్ల 80 లక్షల చెక్కు పంపిణీ చేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా ఎన్ఎస్ఎంఈ, స్వయం సహాయక మహిళా బృందాలకు రూ. 80 కోట్ల చెక్కును అందజేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), నాగర్ కర్నూల్ ఎం.పి.మల్లు రవి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబె దుల్లా కొత్వాల్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ వి.సి.అండ్ ఎం.డి.కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి ఉన్నారు.





## సీఎం పర్యటన దృశ్యమాలిక















### గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం జరిగితే ఎవ్వరినీ అక్కడికి వెళ్లనివ్వలేదు ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా తాను వస్తే నన్ను జైల్లో పెట్టారని గుర్తు చేశారు. దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఎక్కడ మరణించినా ఆనాడు ప్రభుత్వం విపక్షాలను అనుమతివ్వలేదన్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అక్కడకు వెళ్ళలేద, కానీ ఇవాళ మేం ఘటన జరిగిన వెంటనే ఉత్తమ్ గారిని పంపి, కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని సంస్థలను ఇక్కడికి రప్పించామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్ ఇది.. మేం మనోధైర్యం కోల్పోలేదు.ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబాలను ఆదుకోవడంతో పాటు ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్య పరిష్కరించేందుకు అవసరమైతే రోబోలను ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనే పట్టుదలతో ఉందని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు.

